W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

26-3-2025



## ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రతిజ్ఞ

ప్రజా సంక్షేమాన్ని తన ప్రధాన లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగుతుందని జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ, ప్రభుత్వ విధానాలను ప్రజల సమక్షంలో లోతుగా విశ్లేషించారు.

# పాలేరు రైతులకు శీనన్న భరోసా

- భూగర్భజలాలు పెంపు కోసం మరిన్ని చెక్ డ్యామ్‌లు..
- నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఆరు చెక్ డ్యామ్ లను మంజూరు చేసిన మంత్రి పొంగులేటి
- రూ.32.44కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం..
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు..



పాలేరు నియోజకవర్గంలో జలవనరులకు మంచి స్థానం ఉంది. ఒక వైపు పాలేరు, మరో వైపు మున్నేరు, ఇంకోవైపు తాలిపేరు జలాలతో నిత్యం జలాల ప్రవాహం ఉంటుంది.. ఈ మూడు వేర్ల నుంచి లక్షల క్యూసెక్కుల నీరు వృధాగా సముద్రం పాలవుతున్నాయి. ఈ నీటిని చెక్ డ్యామ్ లు ద్వారా పట్టుకుని నిల్వ ఉంచాలనేదే ప్రభుత్వ ప్రయత్నం. అందుకే ప్రతి వేటి పై చెక్ డ్యామ్ లను నిర్మాణం చేస్తే బాగుంటుందని రైతులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికీ తీసుకరాగా మూడు వేర్లపై చెక్ డ్యామ్ లను నిర్మాణం చేసేందుకు మంత్రి పొంగులేటి ప్రభుత్వానికి నివేదికను అందించారు. మంత్రి లేఖను పరిగణనంలోకి తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం మూడు మండలాల్లో ఆరు చెక్ డ్యామ్ లను మంజూరు చేస్తూ జీవో జారీ చేసింది. అందుకు గాను రూ.3244.00లక్షలను కోట్ల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కూసుమంచి, మహా

03



04

## ఫలించిన ఎంపీ వద్దిరాజు కృషి

దీర్ఘకాలంగా మూత పడ్డ ఖమ్మం రైల్వే మధ్య గేటు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చొరవతో ఎట్టకేలకు తెరుచుకుంది. మంగళవారం నుంచి పూర్తి స్థాయిలో రాకపోకలను పునరుద్ధరించడంతో గాంధీ చౌక్, కమాన్ బజార్ వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం రైల్వే స్టేషన్ లో మూడో ప్లాట్ ఫాం విస్తరణ పనులు జరుగుతున్న దృష్ట్యా మధ్య గేటును అధికారులు మూసివేశారు.



## వివాదాలతో హీటెక్కిన వేదిక..!

- ఖమ్మం మున్సిపల్ బడ్జెట్ సమావేశం రసాభాస
- ఎనిమిది నెలల తర్వాత సమావేశం ప్రతిపక్ష ధ్వజమెత్తిన కార్పొరేటర్లు
- ప్రజా సమస్యలపై దృష్టి ఎక్కడ? పాలకులను నిలదీసిన ప్రతిపక్షం
- ప్రోటోకాల్ ఉల్లంఘనపై ఎమ్మెల్సీ ఆవేదన
- మేయర్, కమిషనర్‌తో వాగ్వివాదం

05

# ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రతిజ్ఞ

**ఆరు హామీలు అమలు చేసే వరకు పోరాటం ఆగదు**

**పాలకుల వైఫల్యంపై భాజపా గట్టి పోరు**

**రైతుల న్యాయమైన సమస్యలకు మా మద్దతు**

**ప్రజల విశ్వాసమే భాజపా బలమైన ఆయుధం**

**ప్రజల విశ్వాసమే భాజపా బలమైన ఆయుధం**



**ఖమ్మం , మార్చ్ 25.మహా:** ప్రజా సంక్షేమాన్ని తన ప్రధాన లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగుతుందని జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ, ప్రభుత్వ విధానాలను ప్రజల సమక్షంలో లోతుగా విశ్లేషించారు. జిల్లా ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నప్పటికీ, పాలకులు వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు మేలు చేయడమే తమ ధ్యేయంగా, భాజపా గడపగడపకు వెళ్లి వారి సమస్యలను వినిపిస్తుందని అన్నారు.

### ప్రజా సమస్యలే మా ప్రధాన ఏజెండా

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం వాటిపై సరైన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైందని నెల్లూరి కోటేశ్వరరావు విమర్శించారు. "ప్రతి ప్రభుత్వమూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవే ర్చాల్సిన బాధ్యత వహించాలి. అవి అమలు కాకపోతే, ప్రజా హక్కుల కోసం నిరంతరం పోరాడతాం" అని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని భాజపా పార్టీ గడపగడపకు వెళ్లి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తుందని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఇప్పటికీ పూర్తిగా అమలు చేయలేదని భాజపా నేతలు విమర్శిస్తున్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తుండగా, ప్రభుత్వం కేవలం కొంతమందికే ఆ మాఫీని వర్తింపజేసిందని తెలిపారు. మొత్తం మూడు లక్షల మందికి రుణమాఫీ కావాల్సి ఉండగా, కేవలం రెండు లక్షల మందికే మాఫీ చేయడం రైతాంగాన్ని తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా భాజపా పోరాటాన్ని కొనసాగిస్తుందని చెప్పారు.

### పాలకుల నిర్లక్ష్యంపై విమర్శలు

జిల్లాలో ప్రజా సమస్యలు పక్కనపెట్టి, ముగ్గురు మంత్రులు అభివృద్ధి పనులపై దృష్టి పెట్టకుండా, రాజకీయ కలహాలలో కాలక్షేపం చేస్తున్నారని నెల్లూరి కోటేశ్వరరావు విమర్శించారు. కాంగ్రెస్ - బీఆర్ఎస్ మధ్య పరస్పర ఆరోపణలు పెరిగిపో తున్నాయని, కానీ వీటి వల్ల ప్రజలకు ఎలాంటి మేలుకలుగలేదని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కానీ పాలకులు ప్రజా ప్రయోజనాలను పక్కన పెట్టారని ఆరోపించారు.

### ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు భాజపా ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకుంటుందని తెలిపారు. ఖమ్మం జిల్లాలో భాజపా ప్రజలతో మమేకమై, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేలా ఒత్తిడి తేవాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తామని, భవిష్యత్తులో ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు ముమ్మరం చేస్తామని కోటేశ్వరరావు తెలిపారు.

## భగత్ సింగ్ వారసత్వాన్ని స్వీకరించాలి




**కామేపల్లి మార్చి 25(మహా ):** భగత్ సింగ్ 94వ వర్ధంతి వారోత్సవాలలో భాగంగా కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించారు ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పాల్గొని ప్రసంగిస్తూ దేశంలో విద్యార్థులు, యువకులు భగత్ సింగ్ వారసత్వాన్ని స్వీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) కామేపల్లి మండల కార్యదర్శి కోలా దర్గయ్య నాయకులు నాగులు మీరా, కోటేష్ శ్రీను, కాంతం, సీతారాములు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కోటి, గోటి తలంబ్రాల శోభయాత్ర



**ఖమ్మం - మహా:** ఖమ్మం కమాన్ బజార్ వెంకటేశ్వరస్వామి ఆలయం నుండి ఇందిరా నగర్ పర్ణశాల వరకు శ్రీ రామనామ జపనామంతో ఆ భద్రాద్రి రామయ్య అనుగ్రహంతో తయారు చేసిన కోటి తలంబ్రాల శోభయాత్ర ను శ్రీ లక్ష్మి బాలాజీ సేవ సమితి అధ్యక్షురాలు వడ్డే లక్ష్మి ఆద్వర్యంలో అంగరంగ వైభోగంగా కోలాటాలు , దండ్య , భజన బృందాల తో ఘనంగా నిర్వహించారు .

## బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షులుగా రాంబాబు



**మహా భద్రాచలం:** భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులుగా వాజేడు మండలం గణపురం గ్రామానికి చెందిన కుమ్మరి రాంబాబుని నియమించినట్లు బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు తడికల శివ కుమార్ తెలిపారు. భద్రాచలం బి ఎస్ పి కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాజకీయ అధికారంలో లేని జాతులను రాజకీయంగా ముందుకు తీసుకెళ్ళేందుకు రాజ్యాధికారం వైపుగా తీసుకువెళ్లేందుకు బీఎస్పీ మాత్రమే కృషిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ భద్రాచలం నియోజకవర్గ సీనియర్ నాయకులు కొండా చరణ్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ జనగం కేశవరావు, వెంకటాపురం మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి,వాజేడు మండల అధ్యక్షులు కారం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి పైనుండి దూకి వ్యక్తి ఆత్మహత్య

**మహా భద్రాచలం:** భద్రాచలం బ్రిడ్జి పైనుండి దూకి ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గోదావరిలో నీరు లేకపోవడంతో దూకిన వ్యక్తి బండలపై పడి మరణిం చాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం కొరకు మృతదేహాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా మృతుని వివరాలు తెలియాల్సి ఉంది.

## మేము గిరిజనులం కాదా..?

**మహా భద్రాచలం:** లంబాడాల సంస్కృతి సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు విశిష్టంగా ఉంటాయి. తండాలలో వారి జీవన శైలి ప్రత్యేకంగా ఉంటుంది. లంబాడాలు సామాజికంగా వెనుకబడి ఉన్నారని కెసిఆర్ ప్రభుత్వం తండాలను పంచాయతీలు గా చేసింది. వారి ఆట పాట ఆకర్శించే విధంగా ఉంటుంది.కానీ సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ( ఐ టీ డి ఏ ) అధికారులు ఇప్పుడు లంబాడాలను మరిచారు. ఐ టీ డి ఏ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన గిరిజన మ్యూజియం లో అన్ని గిరిజన తెగల సంస్కృతి సంప్రదాయాలు ప్రతిభించేలా ఏర్పాటు చేయాల్సి ఉండగా... కేవలం ఆదివాసీలకు సంబంధించిన కళాకృతులు మాత్రమే ఉంచారని, లంబాడాల సంప్రదాయాలు తెలియపరిచేందుకు ఎటువంటి ఏర్పాట్లు చెయ్యలేదని లంబాడా సంఘాల ఐక్య వేదిక నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐ టీ డి ఏ అధికారులు గిరిజన సంక్షేమం కోసం కృషి చేస్తున్నారా...? లేక గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టడానికి ఇటువంటి చర్యలు చేపడుతున్నారా అని లంబాడాలు ప్రశ్నిస్తున్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7 లక్షలకు పైబడి ఉన్న లంబాడి జాతి సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లను టూరిస్టులకు తెలిసేలా గిరిజన మ్యూజియం లో ఏర్పాటు చేయక పోవడంపై సోమవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు లంబాడ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.

03
FOLLOW: @ANNTELUGU
26-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు


# పాలేరు రైతులకు శీనన్న భరోసా

## భూగర్భజలాలు పెంపు కోసం మరిన్ని చెక్ డ్యామ్‌లు..

నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఆరు చెక్ | డ్యామ్ లను మంజూరు చేసిన మంత్రి పొంగులేటి | రూ.32.44కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

### హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కూసుమంచి, మార్చి 25, మహా:** పాలేరు నియోజకవర్గంలో జలవనరులకు మంచి స్థానం ఉంది. ఒక వైపు పాలేరు, మరో వైపు మున్నేరు, ఇంకోవైపు తాలిపేరు జలాలతో నిత్యం జలాల ప్రవాహం ఉంటుంది.. ఈ మూడు వేర్ల నుంచి లక్షల క్యూసెక్కుల నీరు వృధాగా సముద్రం పాలవుతున్నాయి. ఈ నీటిని చెక్ డ్యామ్ లు ద్వారా పట్టుకుని నిల్వ ఉంచాలనేదే ప్రభుత్వ ప్రయత్నం. అందుకే ప్రతి వేటి పై చెక్ డ్యామ్ లను నిర్మాణం చేస్తే బాగుంటుందని రైతులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికీ తీసుకరాగా మూడు వేర్లపై చెక్ డ్యామ్ లను నిర్మాణం చేసేందుకు మంత్రి పొంగులేటి ప్రభుత్వానికి నివేదికను అందించారు. మంత్రి లేఖను పరిగణనలోకి తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం మూడు మండలాల్లో ఆరు చెక్ డ్యామ్ లను మంజూరు చేస్తూ జీవో జారీ చేసింది. అందుకు గాను రూ.3244.00లక్షలను కోట్ల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాలేరు నియోజకవర్గంలో రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్తను ప్రకటించింది. రైతులు సాగు చేసే పంటలకు సాగునీటిని అందించేందుకు, భూగర్భజలాలను పెంపొందించేందుకు పాలేరు శాసనసభ సభ్యులు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు ఆరు చెక్ డ్యామ్ లను మంజూరు చేస్తూ అనుమతులను మంజూరు చేశారు. నియోజకవర్గంలో ఆరు చెక్ డ్యామ్ ల నిర్మాణానికి రూ.3244.66 లక్షలను ప్రభుత్వం నిధులను విడుదల చేయగా, టెండర్లకు ఆహ్వానించింది. ఎండాకాలంలోనే చెక్ డ్యామ్ లను నిర్మాణం చేస్తే వచ్చే వర్షాకాలానికి చెక్ డ్యామ్ లలో నీళ్ళు నిల్వ ఉంచోచ్చని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది.. పాలేరు నియోజకవర్గంలో సాగునీటి అవసరాల నిమిత్తం చెక్ డ్యామ్ ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించుట కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో టెండర్లు పిలవడానికి అవసరమైన అనుమతులతో జీవోను విడుదల చేసింది.



GOVERNMENT OF TELANGNA
IRRIGATION & CAD (MI) DEPARTMENT

Memo.No.6602/MI/A2/2024-1, Dated:20-03-2025

Sub: I & CAD Department – Construction of (6) Check dams sanctioned under Palair Constituency – Request to issue necessary permission for calling tenders for taking up of works - Permission accorded - Reg.

Ref: 1.G.O.Ms.No.20, I & CAD (MI) Department, Dated 08-08-2023.
2.From the Chief Engineer (MI), O/o ENC(G), Hyderabad Letter No.CE(I)/Dy.ENC(G)/DCE(P&M)/DEE8/AEE24/CE/KMM, Dt: 13-08-2024

&&&&

In the circumstances reported by the Chief Engineer (MI), Hyderabad in the reference 2nd cited and after careful examination of the matter, Government hereby accord permission to take up the following check dam works and also to call for the tenders which were already sanctioned in the G.O 1st cited.

| S. No | Name of Check dam | Sanctioned Amount (Rs in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of Check Dam at Janbad Tanda (V) Raghunadhapalem (M) (sanctioned under Khammam Constituency) which is now altered to under (Khammam(Ruaral)(M) under Palair Constituency. | 638.00 |
| 2 | Construction of Check Dam at Ootavaguthanda (V) Khammam Rural (M) | 675.00 |
| 3 | Construction of Check Dam at Jakkepally (V) Kusumanchi (M) | 579.00 |
| 4 | Construction of check dam at Chennaram (V) Nelakondapalli (M) | 665.00 |
| 5 | Construction of check dam at Painampalli (V) Nelakondapalli (M) | 433.00 |
| 6 | Construction of check dam at Sadashivapalem (V) Nelakondapalli (M) | 254.60 |
| | Total | 3244.60 |

2. The Chief Engineer (MI), Hyderabad shall take necessary action accordingly.

RAHUL BOJJA
PRINCIPAL SECRETARY TO GOVERNEMNT

To
The Chief Engineer (MI),
O/o. the Engineer-in-Chief (General), TG, Hyderabad
SF

// FORWARDED :: BY ORDER //

SECTION OFFICER



**హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు..**

**పాలేరు నియోజకవర్గం లోని మూడు మండలాలకు ఆరు చెక్ డ్యామ్ లను నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల పక్షాన నిలబడి భారీగా నిధులు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.**

**నాలుగు మండలాల్లో ఆరు చెక్ డ్యామ్ లు..**

పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం రెండు, కూసుమంచి మండలంలో ఒక్కటి, నేలకొండపల్లిలో మూడు చెక్ డ్యామ్ లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఖమ్మం రూరల్ మండలంలో జాన్ బాద్ తండా రూ. 638.00లక్షలు, ఊటావాగుతండాలో రూ. 675.00 లక్షలు, కూసుమంచి మండలంలోని జక్కేపల్లి గ్రామంలో పాలేరు వేటి పై రూ. 579.00లక్షలు, నేలకొండపల్లి మండలంలోని చెన్నారంలో పాలేరు వేటి పై 665.00 పైనంపల్లిలో పాలేరు వేటి పై రూ. 433.00లక్షలు, సదశివాపాలెం గ్రామంలో వాగుపై చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ. 254.60 లక్షలు మొత్తం రూ.3,244.60లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**సత్తుపల్లి, మార్చి 25: మహా:** మండల పరిధిలో కిష్టారం గ్రామానికి చెందిన పత్తిపాటి వినోద్(35 సం") రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సింగరేణి బొగ్గు రవాణాలో లారీ డ్రైవర్ గా పనిచేస్తున్న వినోద్ అన్నపురెడ్డిపల్లి సొంత పని మేరకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా కిష్టారం చెరుకుపల్లి మార్గమధ్యమంలో బైక్ అదుపుతప్పి చెట్టుకు ఢీకొని ఘటన స్థలంలోని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు బొడ్రాయి ధ్వంసం

**నేలకొండపల్లి, మార్చి 25 మహా:** బొడ్రాయి ధ్వంసం ఘటన చిలికి చిలికి గాలి వానగా మారింది. జజాక్ యంత్రం ను అడ్డగించి... అదుపులోకి తీసుకోవటంతో...గ్రామ పెద్దల పై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయుటంతో గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం గ్రామంలో సీసీ రోడ్లు ను నూతనంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో బొడ్రాయి లో జజాక్ మిషన్ తగిలి ప్రమాదవశాత్తు బొడ్రాయి దెబ్బతిన్నది. కాగా గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బొడ్రాయి ఘటన ను మాట్లాడే వరకు పనులుచేయవద్దని గ్రామస్తులు అంతా కలిసి జజాక్ మిషన్ ను అదుపులోకి తీసుకున్నారు.

## గ్రామ దీపికలు ముందస్తు అరెస్ట్

**నేలకొండపల్లి, మార్చి 25 మహా :** తమ న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన హైద్రాబాద్ లో జరిగే మహాధర్నా కార్యక్రమం కు వెళ్లకుండా మంగళవారం స్థానిక పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా గ్రామదీపికల సంఘం జిల్లా నాయకురాలు రాజపుత్ర పార్వతీబాయి మాట్లాడారు... అక్రమ అరెస్టతో ప్రజా ఉద్యమాలను అణివివేయలేరని గుర్తుంచుకోవాలని అన్నారు. కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కు చిత్తశుద్ధి ఉంటే గ్రామదీపికల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాలు గుత్తికొండ రాణి, కృష్ణకుమారి, శైలజ, నాగలక్ష్మి, సునీత, సుజాత,రమాదేవి, రేణుక, రూప తదితరులు పాల్గొన్నారు.

## ఆశాల సమస్యలపై వెంటనే పరిష్కరించాలి

**నేలకొండపల్లి, మార్చి 25 మహా :** ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులో ఆశా వర్కర్ల శాంతియుత ప్రదర్శన మీద పోలీసుల దౌర్జన్య కాండను నిరసిస్తూ మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలతో పాటు ఏడో గ్యారెంటీగా ప్రజా నిరసనలను అందోళనను ఎక్కడ అడ్డుకోమని ప్రజలకు హామీ ఇచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

## ఆశ, గ్రామ దీపికల అక్రమ అరెస్టులు హేయమైన చర్య

**మహా భద్రాచలం:** ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో ధర్నా చేస్తున్న ఆశ గ్రామ దీపికలను అక్రమంగా అరెస్టు చేయటం అత్యంత హేయమైన చర్య అని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు ఎం. బి నర్సారెడ్డి విమర్శించారు. హైదరాబాదులో తమ న్యాయమైన కోర్కెల కోసం ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రు.18,000 ఇవ్వాలని,వివోఏ లకు కూడా కనీసం18000 వేతనం ఇవ్వాలని చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొని సంబంధిత అధికారుల వద్ద ధర్నా చేస్తున్న ఆశ కార్యకర్తలను మరియు గ్రామ దీపికలను అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు.

## టిజిఇ జెఎసి చైర్మన్ గా అమరనేని రామారావు కన్వీనర్‌గా సంఘం వెంకట పుల్లయ్య

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 25 ,మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్ గా అమరనేని రామారావు కన్వీనర్ సంఘం వెంకట పుల్లయ్య నియామితులయ్యారు. దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు స్థానిక పెన్షనర్ల భవనం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల జేఏసీ( టిజిఇ జెఎసి ) సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ గా అమరనేని రామారావు కన్వీనర్ గా సంఘం వెంకట పుల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉద్యోగుల ఆరోగ్య భద్రత, పెండింగ్ పిఆర్సీ, పెండింగ్లో ఉన్న 5డి.ఎ.లు, ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉన్న బకాయిలను మంజూరు చేపించడంకోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు.

# ఫలించిన ఎంపీ వద్దిరాజు కృషి





**ఖమ్మం, మార్చి, 25:మహా:** దీర్ఘకాలంగా మూత పడ్డ ఖమ్మం రైల్వే మధ్య గేటు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చొరవతో ఎట్టకేలకు తెరుచుకుంది. మంగళవారం నుంచి పూర్తి స్థాయిలో రాకపోకలను పునరుద్ధరించడంతో గాంధీ చౌక్, కమాన్ బజార్ వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం రైల్వే స్టేషన్ లో మూడో ప్లాట్ ఫాం విస్తరణ పనులు జరుగుతున్న దృష్ట్యా మధ్య గేటును అధికారులు మూసివేశారు. దాదాపు 4 నెలల పాటు ఈ గేటు మూతపడటంతో.. గాంధీ చౌక్, కమాన్ బజార్ మధ్య వ్యాపార లావాదేవీలు మందగించాయి. ఈ రెండు ప్రాంతాల మధ్య సరుకు రవాణా కు సైతం స్థబ్దత ఏర్పడింది. గేటు మూసివేతతో తాము పడుతున్న ఇబ్బందులను ఇరు ప్రాంతాల వ్యాపారులు ఎంపీ రవిచంద్ర దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించడమే కాకుండా.. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి కూడా తీసుకెళ్లారు. మధ్య గేటు వద్ద బ్రిడ్జి నిర్మించాల్సిన ఆవశ్యకతపై ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా వినతి పత్రం కూడా అందజేశారు. వద్దిరాజు వినతికి స్పందించిన రైల్వే మంత్రి మధ్య గేటు ప్రాంతంలో అండర్ పాస్ మంజూరు కు సాధ్యాసాధ్యలను పరిశీలించాలని ఉన్నతాధికారులకు అక్కడినుంచి ఆదేశాలు ఇచ్చారు. అప్పటి వరకు మూసి ఉన్న గేటు తెరిపించు, రాకపోకలు పునరుద్ధరించాలని ఎంపీ రవిచంద్ర చేసిన విజ్ఞప్తి కి స్పందించి అధికారులు పనులు వేగవంతం చేశారు. ఎట్టకేలకు మధ్య గేటును సోమవారం రాత్రి ప్రయోగాత్మకంగా తెరిచి, మంగళవారం నుంచి పూర్తిగా రాకపోకలు పునరుద్ధరించారు. తమ సమస్య పట్ల స్పందించి రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన ఎంపీ రవిచంద్ర కు గాంధీ చౌక్, కమాన్ బజార్ వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు.

# సజావుగా ధాన్యం కొనుగోలు జరగాలి

**ఖమ్మం, మార్చి -25, మహా:** యాసంగి మార్కెటింగ్ సీజన్ లో ఖమ్మం జిల్లాలో సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు ఖమ్మం జిల్లాలో విజయవంతంగా జరిగిందని అభినందించారు. రైతు కోసం పనిచేస్తున్నామనే అంశాన్ని ప్రతి ఒక్కరు జ్ఞాపకం పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతులు పండించిన వరి పంట విస్తీర్ణం, పంట కోతల సమయం, కొనుగోలు కేంద్రాలకు ఎప్పుడు పంటలు తీసుకుని వస్తారనే అంశం వ్యవసాయ శాఖ ప్రణాళిక బద్ధంగా షెడ్యూల్ చేయాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్ఫాలిన్, గన్ని సంచులు మొదలైన మౌళిక వసతులు ఉండేలా చూడాలని అన్నారు.వేయింగ్ యంత్రాలను, తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిఫై చేయాలని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు పెట్టుకోవాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. రైతులు పండించిన సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు సర్టిఫై చేయాలని కలెక్టర్ సూచించారు.




గ్రామాలలోనే తేమ యంత్రాలు అందుబాటులో పెట్టి, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ముందుగా రైతులకు బస్తాలు ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. కొనుగోలు సమయంలో మాత్రమే రైతులకు బస్తాలు ఇవ్వాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉన్న బస్తాల వివరాలను ఎప్పటికప్పుడు నోటీసు బోర్డులో అప్ డేట్ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేసేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు నూతన సిమ్ కార్డులను అందించి డేటా ఎంట్రీ సత్వరం జరిగేలా చూడాలని అన్నారు. రైతులకు 48 గంటల వ్యవధిలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లోనూ తాళ్ళు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ఒకేసారి జరుగుతున్న నేపథ్యంలో రవాణా వాహనాలకు ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సరిహద్దు ప్రాంతాలలో ఇతర రాష్ట్రాల నుంచి సన్న రకం ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా రైతులందరికీ విజ్ఞప్తి పేరున రబీ వ్యవసాయ మార్కెటింగ్ సీజన్ కు సంబంధించిన కనీస మద్దతు ధరలు తెలిపే కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి గంగాధర్, ప్రత్యేక అధికారులు, సెంటర్ ఇన్చార్జి లు ఐ.కె.పి., తదితరులు పాల్గొన్నారు.

## దెందుకూరు గ్రామవాసి పగిడిపల్లి వెంకటేశ్వర్లుకు డాక్టరేట్



**మధిర మార్చి 25 మహా:** మండల పరిధిలోని దెందుకూరు గ్రామానికి చెందిన పగిడిపల్లి వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి గౌరవ డాక్టరేట్ లభించింది. ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు, జాషువా సాహిత్య వేదిక ఖమ్మం ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లుకు డాక్టరేట్ రావడం అభినందనీయం అని గ్రామానికి చెందిన ప్రముఖ నాయకులు చుంచు విజయ్ పేర్కొన్నారు.

## ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

**బోనకల్, మహా :** మండల కేంద్రంలో కొత్త మసీదులో ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా 400 మంది పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ సందర్భంగా తోఫా(పండుగ సామాగ్రి)పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ మాట్లాడుతూ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ,ప్రభుత్వం కూడా ముస్లింల సంక్షేమం పట్ల, అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారించి బడ్జెట్ కేటాయించాలని కోరారు. ముస్లింలకు రాజీవ్ వికాస్ రుణాలలో ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆశాలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**బోనకల్, మహా:** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి తరలి వెళ్తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. ఆశాలను అరెస్ట్ చేయడాన్ని సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు,గిరిజన సంఘం నాయకులు గుగులోతు నరేష్ తీవ్రంగా ఖండించారు. నిన్న ఆశాలను అరెస్టు చేసినందుకు నిరసనగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మండల ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యశోద, కెవిపిఎస్ నాయకుడు యేసుపోగు బాబు, ముష్టికుంట గ్రామ శాఖ సభ్యుడు కొమ్మినేని పురుషోత్తం తదితరులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు..వ్యక్తికి తీవ్రగాయాలు

**కూసుమంచి, మార్చి 25, మహా:** ఎదురెదురుగా వస్తున్న కారు, బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఒ వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన కూసుమంచి మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి పాలేరు గ్రామానికి చెందిన వల్లపు వెంకన్న అతని ద్విచక్ర వాహనంపై పాలేరు వైపు వెళ్తుండగా, జుజ్జుల్ రావు పేట గ్రామ శివారులోని జాతీయ రహదారి అండర్పాస్ బ్రిడ్జి కింద ఎదురుగా వస్తున్న కారు అతని ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో బైక్ పై ప్రయాణిస్తున్న వెంకన్న కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న స్థానికులు 108 సాయంతో ఖమ్మం ఆసుపత్రి కి తరలించారు.

# వివాదాలతో హీటెక్కిన వేదిక..!

## ఖమ్మం మున్సిపల్ బడ్జెట్ సమావేశం రసాభాస





- ఎనిమిది నెలల తర్వాత సమావేశం
- ప్రతిపక్ష ధ్వజమెత్తిన కార్పొరేటర్లు
- ప్రజా సమస్యలపై దృష్టి ఎక్కడ?
- పాలకులను నిలదీసిన ప్రతిపక్షం
- ప్రోటోకాల్ ఉల్లంఘనపై ఎమ్మెల్సీ ఆవేదన
- మేయర్, కమిషనర్‌తో వాగ్వివాదం
- సమస్యలు పరిష్కారం కానిదే బడ్జెట్ మన్నించం
- టీఆర్ఎస్ సభ్యుల హెచ్చరిక
- కలెక్టర్ చరవతో సద్దుమనిగిన వివాదం
- ఖమ్మం నగరాభివృద్ధికి కొత్త బడ్జెట్

**ఖమ్మం - మహా:** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం హాట్‌టాపిక్‌గా మారింది. ఎనిమిది నెలలుగా ఎలాంటి సమావేశాలు నిర్వహించకుండా, నేరుగా బడ్జెట్ సమావేశానికి రావడంపై ప్రతిపక్ష కార్పొరేటర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని పారిశుధ్య సమస్యలు, మంచినీటి ఇబ్బందులు పెరిగిపోతున్నా, పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. సమావేశంలో ప్రోటోకాల్ పాటించకపోవడంతో ఎమ్మెల్సీ తాత మధుసూదన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, కమిషనర్‌తో వాగ్వాదానికి దిగారు. టీఆర్ఎస్ కార్పొరేటర్లు కూడా ఈ సమావేశంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజా సమస్యలు పరిష్కారం కానిదే బడ్జెట్ సమావేశాన్ని వ్యతిరేకిస్తామని హెచ్చరించారు. మొత్తం మీద ఈ సమావేశం ఆందోళనల మధ్య కొనసాగింది.

### బడ్జెట్ సమావేశం ప్రతిపక్ష ఆగ్రహావేశం

ఎనిమిది నెలల అనంతరం నిర్వహించిన ఖమ్మం మున్సిపల్ బడ్జెట్ సమావేశం తీవ్ర వివాదాలకు దారి తీసింది. పాలకులు ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడంపై ప్రతిపక్ష కార్పొరేటర్లు మండిపడ్డారు. నగరంలో పారిశుధ్యం, మంచినీటి సమస్యలు పెరిగిపోతున్నా, పాలకులు మాత్రం బడ్జెట్ సమావేశానికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని వారు ఆరోపించారు. ప్రజల సమస్యలపై చర్చించకుండా, బడ్జెట్ ప్రవేశపెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.

### ప్రోటోకాల్ వివాదం ఎమ్మెల్సీ ఆవేదన

సమావేశంలో ప్రోటోకాల్ పాటించకపోవడం మరో వివాదానికి దారి తీసింది. ఎమ్మెల్సీ తాత మధుసూదన్ తన పేరు నేమ్‌బోర్డ్‌లో లేకపోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మేయర్ పునుకోలును, కమిషనర్ అభిలాష్ అగస్త్యను ఉద్దేశించి తీవ్ర స్థాయిలో అభ్యంతరాలు వ్యక్తం చేశారు. తనకు తగిన గౌరవం ఇవ్వకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. దీనిపై కమిషనర్ తనకు సంబంధం లేదని చెప్పడంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది.

### టీఆర్ఎస్ కార్పొరేటర్ల తీవ్ర విమర్శలు

టీఆర్ఎస్ కార్పొరేటర్లు బడ్జెట్ సమావేశ విధానంపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రజా సమస్యలు పెరిగిపోతున్నా, వాటి పరిష్కారంపై చర్చ లేకుండా బడ్జెట్ సమావేశం నిర్వహించడం ప్రజలను మోసగించడమేనని వారు విమర్శించారు. సమస్యలు పరిష్కారం కానిదే బడ్జెట్ సమావేశాన్ని అంగీకరించబోమని హెచ్చరించారు. పాలకులు తమ గెలుపు కోసం మాత్రమే పాలన చేస్తున్నారని, ప్రజా సంక్షేమం కోసం ఏ చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపించారు.

### నగర అభివృద్ధికి సమగ్ర బడ్జెట్

2024-25 సవరించిన బడ్జెట్, 2025-26 ప్రణాళికా బడ్జెట్‌ను ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ విడుదల చేసింది. మౌలిక వసతుల విస్తరణ, పారిశుధ్యం, రహదారి నిర్మాణం వంటి అంశాలకు పెద్దపీట వేయడం విశేషం. 10,738.27 లక్షల ఆదాయ అంచనాలతో రూపొందించిన ఈ బడ్జెట్, మున్సిపల్ పాలనలో పారదర్శకతను మెరుగుపరిచే విధంగా ఉండాలని అధికారులు పేర్కొన్నారు.

### ఆదాయ వనరుల మెరుగుదల

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కొత్త ఆదాయ వనరులను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టింది.
స్థిరాస్తి పన్ను వసూళ్లు: 2024-25లో 3085.00 లక్షలు, 2025-26లో 3392.00 లక్షలు
స్టాంప్ డ్యూటీ ఆదాయం: 2024-25లో 1200.00 లక్షలు, 2025-26లో 1300.00 లక్షలు
ఇతర ఆదాయాలు: 4692.00 లక్షలు
పన్నేతర ఆదాయాల్లో అద్దె, పారిశుధ్య విభాగ ఆదాయం, ఇంజినీరింగ్ విభాగ ఆదాయం కీలకంగా మారాయి.

### ఖర్చుల విభజన అభివృద్ధికి పెద్దపీట

నగర అభివృద్ధికి కేటాయించిన నిధులు, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడ్డాయి.
జీతాలు వేతనాలు: 3070.00 లక్షలు
సంరక్షణ ఖర్చులు: 1116.00 లక్షలు
విద్యుత్ బిల్లు: 1090.00 లక్షలు
పచ్చదనం కోసం బడ్జెట్: 1028.26 లక్షలు
వార్డుల అభివృద్ధి పనులు: 1497.89 లక్షలు

### ఖమ్మం నగరాన్ని మోడల్ సిటీగా మార్చే ప్రణాళికలు

ఖమ్మం నగర పాలక సంస్థ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, స్మార్ట్ సిటీ లక్ష్యాలను అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది.
రహదారుల విస్తరణ, డ్రైనేజీ, మురుగునీటి శుద్ధీకరణ
స్మార్ట్ సిటీ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు
కమ్యూనిటీ హాళ్లు, పార్కుల అభివృద్ధి
కాలనీల ఆధునికీకరణ

### బడ్జెట్ అమలుకు పారదర్శక పాలన కీలకం

ఈ బడ్జెట్ ద్వారా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నగరాభివృద్ధికి కొత్త దిశను చూపించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రజల ఆరోగ్యం, పారిశుధ్యం, మౌలిక వసతుల విస్తరణపై దృష్టి పెట్టింది. అయితే, బడ్జెట్ ప్రణాళికలు పూర్తిగా అమలైతేనే నగరం అభివృద్ధి చెందుతుందనే అంశం ప్రజలకు స్పష్టంగా తెలియాల్సిన అవసరం ఉంది.
ఈ బడ్జెట్ సమావేశం వివాదాలతో నిండినప్పటికీ, ఖమ్మం అభివృద్ధికి ప్రభుత్వం, మున్సిపల్ పాలకులు తీసుకున్న నిర్ణయాలు కీలకం. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా బడ్జెట్ సమావేశం నిర్వహించడం ప్రతిపక్షాల ఆగ్రహానికి కారణమైంది. పాలకులు, అధికారులు సమర్థవంతంగా పని చేసి ప్రజా సమస్యలు పరిష్కరించగలిగితేనే ఖమ్మం మోడల్ సిటీగా ఎదుగుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో కుల వివక్ష పై ప్రతిఘటిద్దాం

**ఎర్రుపాలెం, మహా:** మహనీయుల మాసంలో అంబేద్కర్ స్ఫూర్తితో కుల వివక్ష,అంటరానితనంపై ప్రత్యక్ష పోరాటాలు నిర్వహించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బనిగండ్ల పాడు ఎస్సీ కాలనీలో సగ్గుర్తి సంజీవరావు అధ్యక్షతన కేవీపీఎస్ మండల మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా మనోహర్ పాల్గొని ప్రసంగిస్తూ మహనీయుల మాసమైన ఏప్రిల్ నెలలో పూలే, అంబేద్కర్ ల స్ఫూర్తితో జిల్లా వ్యాప్తంగా రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనకై కుల వివక్ష రూపాలపై ప్రత్యక్షంగా ప్రతిఘటన ఉద్యమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ గ్రామాలలో పట్టణాలలో దళితులపైన అనగారిన వర్గాల పైన కుల వివక్ష దాడులు హత్యలు అత్యాచారాలు కొనసాగడం అత్యంత హేయనీయమని వారు పేర్కొన్నారు. మహనీయులు అందించిన మార్గదర్శనంలో సామాజిక పోరాటాలలో యువత కలిసి రావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో పాలిస్తున్న మతోన్మాద బిజెపి పార్టీ రాజ్యాంగానికి, రిజర్వేషన్లకు విఘాతం కల్పిస్తున్నారని, భారత రాజ్యాంగ పరిరక్షణ కొరకు, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు కొరకు ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాస పథకం కింద రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మహా పత్రిక

## రికార్డు స్థాయిలో అత్యధిక బొగ్గు రవాణాను సాధించిన కొత్తగూడెం ఏరియా



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 25 ,మహా:** సోమవారం కొత్తగూడెం ఏరియాలో ఒక్క రోజుకు గాను 68,056 టన్నుల బొగ్గు రవాణా చేసి ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా బొగ్గు రవాణా చేసిందని, ఇందులో రైలు మార్గం ద్వారా 14 రేక్స్ బొగ్గు రవాణాను చేసిందని, 10 రేక్స్ జే.వి.ఆర్.సి హెచ్.పి నుండి రవాణా చేయగా, మిగిలిన 04 రేక్స్ ఆర్.సి హెచ్.పి నుండి రవాణా చేయడం జరిగిందని కొత్తగూడెం ఏరియా జిఎం ఎం షాలెంరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ఉత్పత్తిలో భాగంగా జేవిఆర్ఓసి-2 నుండి గత సంవత్సరం సాధించిన 110.68 లక్షల టన్నులను సోమవారం అధిగమించి 110.95 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణి మొత్తంలోనే కొత్తగూడెం ఏరియా గత సంవత్సరం సాధించిన 138 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు 152.85 లక్షల టన్నుల రవాణాను అధిగమించామని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు తెలియజేసారు. ఈ రికార్డు ను నెలకొల్పటంలో భాగస్తులైనటువంటి ఉద్యోగులకు, అధికారులకు మరియు యూనియన్ ప్రతినిధులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇదేవిధంగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా సాధించి కొత్తగూడెం ఏరియా పురోగాభివృదికి తోడ్పడుతూ కంపెనీ పురోగాభివృద్ధిలో కొత్తగూడెం ఏరియా ప్రధాన భూమిక పోషించటానికి కృషిచేయాలని జిఎం కోరారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

## 30 మంది వ్యవసాయ కూలీలకు తీవ్ర గాయాలు

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 25 ,మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. టాటా ఏస్ వాహనంలో ప్రయాణిస్తున్న 30 మంది కూలీలందరూ తీవ్ర గాయాల పాయలయ్యారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం బేతాళపాడు పంచాయతీ చీపురుగూడెం నుండి 20 మంది, ఎలకలొడ్డు నుండి 5 గురు, బాడవపోలు నుండి ముగ్గురు, టాక్యాతండా నుండి 2, చెందిన సుమారు 30 మంది వ్యవసాయ కూలీలు బ్రతుకు తెరువు కోసం ఏనుకూరు మండలంలోని రాజులపాలెంలో మొక్కజొన్న కంకులు విరించేందుకు, అదే ప్రాంతానికి చెందిన టాటా ఏస్ వాహనంలో మంగళవారం ఉదయాన్నే బయలుదేరారు. వాహనం బేతాళపాడు గ్రామ ముఖద్వారంగా ఉన్న పెద్దవాగు చప్టా వద్దకు రాగానే ఒక్కసారిగా అదుపుతప్పి పెద్దవాగులో పడిపోయింది. దీంతో టాటా ఏస్ వాహనంలో ఉన్న 30 మంది, పెద్దవాగులో పడిపోయారు. వాహనం నుండి వాగులో పడిపోగానే, కాళ్లు చేతులు విరిగిపోయి తీవ్రగాయాల పాలై, 30 మంది కూలీలు చల్లా చదురుగా పడిపోయారు. తీవ్ర గాయాల పాలై అర్థనాదాలు చేయడంతో, క్షతగాత్రుల అర్ధనాగాలు విన్న గ్రామస్తులు వెంటనే సహాయ చర్యలు చేపట్టారు. గాయపడ్డ వారందరికీ జూలూరుపాడు పోలీసుల సహకారంతో, అంబులెన్స్ ద్వారా కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దాదాపు 25 మందికి కాళ్లు చేతులు విరిగినట్లు, బంధువులు తెలిపారు. సంఘటనా స్థలంలో నలుగురు కూలీలు తీవ్రంగా గాయపడగా, ఇద్దరిని వరంగల్ ఎంజీఎంకు తరలించారు . అక్కడ కూడా పరిస్థితి విషమించడంతో అక్కడినుండి తీవ్రంగా గాయపడ్డ ఓ వ్యక్తిని, హైదరాబాద్ తరలించినట్లు బంధువులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద వార్త తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్, కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో సంప్రదించి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జూలూరుపాడు మాజీ సొసైటీ అధ్యక్షులు లేళ్ల వెంకటరెడ్డి కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి క్షతగాత్రులు పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా వైద్యులను కోరారు. న్యూ డెమోక్రసీ కి చెందిన నాయకులు ఆసుపత్రికి సందర్శించి క్షతగాత్రులను ఓదార్చారు. తక్షణమే ప్రభుత్వం క్షతగాత్రులకు ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు.

జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామపంచాయతీలో ఒకేసారి 30 మంది వ్యవసాయ కూలీలు ప్రమాదం బారిన పడి తీవ్రంగా గాయపడటంతో జిల్లాలో సంచలనంగా మారింది. పొట్టకూటికోసం వ్యవసాయ పనులకు బయలుదేరడం కూలీలు ప్రమాదం బారిన పడటంతో పలువురు రాజకీయ నాయకులు, కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి క్షతగాత్రులను పరామర్శించారు. ఇది ఇలా ఉండగా, ప్రమాదానికి గురైన వారిలో సోడె శేఖర్ తీవ్రగాయాల పాలయ్యాడని బంధువులు తెలిపారు. ఉదయాన్నే పనులకు బయలుదేరి ఊరు దాటకముందే ప్రమాదం బారిన పడి తీవ్ర గాయాలు పాలైన కూలీలను చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

ఏ పూటకాపూట కూలికి వెళితే కానీ పూట గడవని అత్యంత పేదరికంలో ఉన్న తమకు జరిగిన రోడ్డు ప్రమాదం వలన తమ కుటుంబాల పరిస్థితి ఏమిటని వ్యవసాయ కూలీలు రోదిస్తున్నారు. ప్రమాదానికి గురైన కుటుంబాలను ఆదుకోవాలి... బేతాళపాడు మాజీ సర్పంచ్ గుగులోతు రాందాస్...

బేతాళ పాడు పంచాయతీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సుమారు 30 మంది వ్యవసాయ కూలీలు వ్యవసాయ కూలీలు తీవ్రంగా గాయపడడం అత్యంత దురదృష్టకరమని, ఏపూట కా పూట పనులు చేసుకుంటే గాని పూట గడవని కూలీలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సర్పంచ్ గుగులోతు రాందాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఎన్కౌంటర్ లో ముగ్గురు మావోయిస్టు లు మృతి

### ఎదురు కాల్పులలో అగ్రనేత మురళి హతం

**మహా భద్రాచలం:** ఛత్తీస్ ఘడ్ బీజాపూర్- దంతేవాడ జిల్లాల సరిహద్దుల్లో మరో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు.ఈ ఎదురు కాల్పులలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు సుధీర్ అలియాస్ సుధాకర్ అలియాస్ మురళి మృతి చెందాడు. ఇతని పై రు. 25 లక్షల రివార్డ్ ఉంది. ఇతని స్వగ్రామం వరంగల్. కాగా 2025 వ సంవత్సరం గడిచిన 83 రోజులలో మొత్తం 100 మంది మావోలను మట్టబెట్టినట్లు పోలీసులు తెలిపారు.సంఘటన స్థలం నుండి మావోయిస్ట్ మృత దేహాలను,ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు.



## ఒకే దేశం ఒకే ఎన్నిక పై బిజెపి ఆధ్వర్యంలో అవగాహన

**చింతకాని, మార్చి 25 (మహా):** ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు చింతకాని మండల అధ్యక్షుడు కొండా గోపి ఆధ్వర్యంలో వందనం గ్రామంలో బిజెపి కార్యకర్త షేక్ సిద్దు మియా ఇంటివద్ద ఒకే దేశం ఒకే ఎన్నిక బిజెపి దృష్టి కోణం భారతదేశంలో ఏకకాలిక ఎన్నికల సంస్కరణ కార్యచరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్ పాల్గొని ఒకే దేశం ఒకే ఎన్నిక పై బీజేపీ నాయకులు అవగాహన చేసుకుని, మండలాల వారిగా పోలింగ్ బూతుల వారిగా ప్రజలకు తెలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదుల వీరభద్ర , ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు అనగానే రామారావు, ఇమ్మడి సత్యనారాయణ, సిద్దు మీయ, మాజీ సర్పంచ్ కోరిపల్లి శీను, గోదా మంగయ్య, సికిందర్ తాతారావు, సురేష్, పులి ప్రవీణ్ , బీజేవైఎం ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి గోపి, నారపోగు నరసింహారావు, రామ కోటయ్య , తదితర నాయకులు పాల్గొన్నారు.



07
FOLLOW: @ANNTELUGU
26-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఉపాధి హామీ పనుల్లో కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 25 , మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం లో జరుగుతున్న పలు ఉపాధి హామీ కూలి పనులను స్వయంగా వెళ్ళి పరిశీలించిన కలెక్టర్.. కూలీలతో కలిసి పలుగు పార పట్టి మట్టి తవ్వి పోశారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ టేకులపల్లి మండలం బోడు గ్రామపంచాయతీ నందు జరుగుచున్న రైతు సమ్మయ్య ఫారం పాండు పనిని పరిశీలించి కూలీలతో పాటు సరదాగా సుమారు 45 నిమిషాలు పనిచేసినారు. మరియు పక్కనే జరుగుతున్న రహదారి నిర్మాణం పనిని పరిశీలించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు మరియు ప్రతి కుటుంబం 100 రోజులు పూర్తి చేసుకోవాలని, ప్రతిరోజు ప్రతి కూలి 300 రూపాయలు కొలతల ప్రకారం పని చేసుకోవాలని ఎక్కువ గంటలు పని చేయాలని, మరియు ఎండాకాలం దృష్ట్యా ఉదయాన్నే ఉపాధి పనులకు హాజరయ్యి పని చేసుకోవాలని కూలీలకు తెలియజేశారు. రైతులు రాబోయే రోజులలో నీటి ఎద్దడి దృష్ట్యా అందరూ ఫారం పాడు నిర్మాణాలను పెద్ద ఎత్తున నిర్మించుకోవాలని, మరియు ఎక్కువ ఆదాయం వచ్చే మునగ పంటల సాగును చేపట్టాలని రైతులకు తెలియజేశారు. మరియు ముగ్గురు రైతులు యాదగిరి, రవి మరియు శ్రీను లు సాగు చేస్తున్న 6 ఎకరాల మునగ తోట సాగును పరిశీలించి రైతులతో మాట్లాడినారు. మరియు సంతృప్తి వ్యక్తం చేసినారు. అనంతరం ఎర్రాయి గూడెం గ్రామపంచాయతీ నందు ఉపాధి హామీ పథకంలో నూతనంగా నిర్మించిన రెండు పశు వుల షెడ్లను గుగులోత్ శాంతి మరియు బీమ్లు షెడ్ లను పరిశీలించి వీటిని పశువుల కొరకు సద్వినియోగం చేసుకోవాలని రైతులను ఆదేశించారు. రైతులకు, అధికారులకు పలు సూచనలు చేసినారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన , ఎంపీడీవో జి. రవీందర్, ఎంపీఓ గాంధీ మరియు ఏవో అన్నపూర్ణ, ఏపీవో శ్రీనివాస్ ఈసీ తిరుపతయ్య టిఏ ఈశ్వరి ఎఫ్ఏ లు కార్యదర్శిలు మరియు ఇతర శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

**సత్తుపల్లి- మహా:** ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామ వద్ద చోటుచేసుకుంది. మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన పత్తిపాటి వినోద్(32) సోమవారం రాత్రి కొత్తగూడెం లో ఉండే అత్తగారి ఇంటికి వెళ్తున్నాను అని చెప్పి ఇంటి వద్ద నుంచి ద్విచక్ర వాహనం పై బయలుదేరాడు. మంగళవారం అటుగా వెళ్ళే కొందరు వ్యక్తులు చెరుకుపల్లి గ్రామ శివారు టెంపుల్స్ సమీపంలో ఓ వ్యక్తి విగతజీవిగా పడిఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు దర్యాప్తు చేసి అతడిని పత్తిపాటి వినోద్ గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. చెట్టును ఢీ కొన్న ప్రమాదంలో ఇతను మృతి చెందినట్లు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తాళాలు పగలగొట్టి చోరీ

**సత్తుపల్లి - మహా:** ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి చోరికి పాల్పడిన ఘటన మంగళవారం మండల పరిధిలోని సదాశివునిపేట గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన కాల్నేని రాజేష్ కుటుంబ సభ్యులతో ఆస్పత్రి పని మీద 3 రోజులు హైదరాబాదు వెళ్ళారు. ఈ సమయంలో ఇంటి తాళాలు పగలకొట్టి రూ.2 లక్షల విలువ గల బంగారం, వెండి ఆభరణాలు, రూ.35 వేల నగదును అపహరించినట్లు కాల్నేని రాజేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఒకే దేశం ఒకే ఎన్నికపై బిజెపి ఆధ్వర్యంలోఅవగాహన కార్యక్రమం

**చింతకాని, మార్చి 25(మహా):** ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు చింతకాని మండల అధ్యక్షుడు కొండా గోపి ఆధ్వర్యంలో వందనం గ్రామంలో బిజెపి కార్యకర్త షేక్ సిద్ధ మియా ఇంటివద్ద ఒకే దేశం ఒకే ఎన్నిక బిజెపి దృష్టి కోణం భారతదేశంలో ఏకకాలిక ఎన్నికల సంస్కరణ కార్యచరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్ పాల్గొని ఒకే దేశం ఒకే ఎన్నిక పై బీజేపీ నాయకులు అవగాహన చేసుకుని, మండలాల వారిగా పోలింగ్ బూతుల వారిగా ప్రజలకు తెలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదుల వీరభద్ర , ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు అనగాని రామారావు, ఇమ్మడి సత్యనారాయణ, సిద్ధు మీయ, మాజీ సర్పంచ్ కోరిపల్లి శీను, గోదా మంగయ్య, సికిందర్ తాతారావు, సురేష్, పులి ప్రవీణ్ , బీజేవైఎం ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి గోపి, నారపోగు నరసింహారావు, రామ కోటయ్య , తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొత్కేపల్లి గ్రామంలో అఖిలపక్ష కమిటీ సమావేశం

**చింతకాని, మార్చి 15మహా:** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మరియు విద్యుత్ ప్రణాళిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచనలతో మత్కేపల్లి (నమవరం) గ్రామంలో అఖిలపక్షం కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కింద సీసీ రోడ్లు %౬% డ్రైనేజీ కాలువలకు 50 లక్షల నిధులతో ఎస్సీ కాలనీ అభివృద్ధి కొరకు కాలనీవాసులతో తిరుగుతూ చర్చించి పలు సలహాలు సూచనలు చేసారు. ప్రతి ఒక్కరు అభివృద్ధి కోసం సహకరించాలని చింతకాని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, మత్కేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కంచం కోటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు, మండల ఉపాధ్యక్షులు బొల్లికొండ రామారావు,గోద ప్రసాద్,నర్సంశెట్టి శ్రీనివాసరావు, బొల్లికొండ వెంకటనారాయణ,గోద వెంకన్న,బండి ఉపేందర్,కొల్లి నరేష్,కొల్లి బిక్షం,సామేలు, కొల్లి రామారావు,జిల్లపల్లి నాగేశ్వరరావు,దర్శ బాలకృష్ణ, దర్శన నాగేశ్వరావు,కొమ్ము వెంకటనారాయణ, వేల్పుల లవ్ కుమార్,జిల్లాపల్లి గోవిందరావు,బండి నారాయణ, బండి రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.






## సికిల్ సెల్ అనీమియాపై మహా సంగ్రామం!

**ఖమ్మం - మహా:** భారతదేశానికి మరో శత్రువు! మౌనంగా విస్తరిస్తూ పిల్లలు, యువత, గిరిజనులను కబళిస్తున్న ప్రాణాంతక వ్యాధి %-% సికిల్ సెల్ అనీమియా. ఇది ఒకసారి బారినపడితే ఆరోగ్యాన్ని కోల్పోయే ప్రమాదం. ఇప్పుడు దీన్ని కట్టడి చేయాలని జాతీయ సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్ ఉద్యమిస్తోంది. ఇందుకు భాగంగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన, శిక్షణ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ప్రధాన ఆసుపత్రి, పి.హెచ్.సి., యూ.పి.హెచ్.సిల్లో విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, గిరిజన సంక్షేమ టీచర్లకు ఈ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సికిల్ సెల్ నోడల్ ఆఫీసర్ డా. వెంకట రమణ నేతృత్వం వహించగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డా. బి. కళావతి బాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వ్యాధి తల్లి తండ్రుల నుంచి వారసత్వంగా వచ్చే జన్యుపరమైన రక్త రుగ్మత. ఇందులో ఎర్ర రక్తకణాలు సికిల్ ఆకారాన్ని (%జ%-ఆకారాన్ని) దాల్చి, రక్త ప్రసరణలో ఆటంకం కలిగిస్తాయి. ఫలితంగా తీవ్రమైన రక్తహీనత,నిత్యం నిస్సత్తువ, అలసట, శరీరంలో తీవ్రమైన నొప్పులు, జీవితకాలం తగ్గే అవకాశం ఉంది.

ఇది ప్రధానంగా గిరిజన సముదాయాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. ఇకపై ఈ వ్యాధికి సమర్థంగా ఎదురొడ్డాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.

### 5 మంది తీవ్రమైన బాధితులు!

జిల్లాలో ఇప్పటివరకు 87,448 మంది గిరిజనులపై స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. 274 మంది క్యారియర్లుగా గుర్తించగా, 5 మంది తీవ్రమైన రోగులుగా నిర్ధారణ అయ్యారు. వీరిని సికిల్ సెల్ పోర్టల్‌లో నమోదు చేసి, వారికి ప్రత్యేక వైద్యం అందిస్తున్నారు. వికలాంగత ధ్రువీకరణ పత్రాలు (యూనిక్ డిజాబిలిటీ ఐడీ కార్డ్) అందజేసి, విద్య, ఉద్యోగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పిస్తున్నారు.

### శిక్షణా శిబిరంలో హైలైట్స్!

స్టేట్ ట్రైనింగ్ టీమ్ హాజరు డాక్టర్ల ప్రత్యేక బృందం ఈ శిక్షణను మరింత ప్రభావవంతంగా నిర్వహించింది. పవర్‌పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా అవగాహన నిమ్స్ హాస్పిటల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. మధువరన్, డా. గణేష్ నాయక్ ల్యాబ్ టెస్టులు, చికిత్స విధానాల గురించి వివరించారు.ప్రోగ్రాం అధికారులు డా. చందు నాయక్, డా. రామారావు సికిల్ సెల్ వ్యాప్తి, నివారణ చర్యలపై తమ విశ్లేషణ అందించారు. డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ట్రైబల్ వెల్ఫేర్ టీచర్లు, మాస్ మీడియా అధికారులు అందరూ శిక్షణలో పాల్గొని పూర్తి అవగాహన పొందారు.

### సికిల్ సెల్ వ్యాధిని కట్టడి చేయాలంటే...?

ప్రతి గిరిజన కుటుంబానికి స్క్రీనింగ్ పరీక్షలు చేయాలి.
క్యారియర్లను గుర్తించి, వారికి వైద్య పర్యవేక్షణ అందించాలి.
ప్రజల్లో అవగాహన పెంచేందుకు పెద్ద ఎత్తున ప్రచారం చేయాలి.
సికిల్ సెల్ పోర్టల్‌ను అప్డేట్ చేస్తూ, ప్రతి బాధితుడిని ట్రాక్ చేయాలి.
వైద్య రంగం, ప్రభుత్వ యంత్రాంగం సమిష్టిగా ముందుకు రావాలి.

### సికిల్ సెల్ నిర్మూలన ప్రజా ఆరోగ్య రక్షణకు మిషన్!

ఈ వ్యాధిని నిర్మూలించాలంటే కేవలం వైద్య రంగం మాత్రమే కాదు, మొత్తం సమాజం చొరవ చూపాలి. ప్రతి ఒక్కరూ దీని గురించి తెలుసుకుని, స్వీయ రక్షణ, వైద్య సాయం కోసం ముందుకు రావాలి. ప్రభుత్వం చేపడుతున్న ఈ మిషన్ విజయవంతమైతే, భవిష్యత్ తరాలకు ఒక గొప్ప గిఫ్ట్ అవుతుంది.

# సమాజ భద్రతపై కఠిన చర్యలు



**ఖమ్మం - మహా:** ఖమ్మం నగరంలో శాంతి, భద్రతలను పరిరక్షించేందుకు పోలీసులు మరింత కృషి చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనరేట్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన నేరాలను సమీక్షిస్తూ, ప్రజల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్ల వారీగా గ్రేవ్, నాన్-గ్రేవ్, పోక్సో కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల విచారణపై విశ్లేషణ జరిపిన కమిషనర్, నేరస్తులకు శిక్ష తప్పదనే భావన సమాజంలో నెలకొనాలని పేర్కొన్నారు. ప్రతి కేసును నిష్పక్షపాతంగా, అత్యంత సమర్థవంతంగా దర్యాప్తు చేసి, బాధితులకు న్యాయం అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. కీలక నేర కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదునుంచి అభియోగపత్రం దాఖలు వరకు క్రమబద్ధమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆదేశించిన పోలీస్ కమిషనర్, హత్యలు, దోపిడీలు, లైంగిక దాడులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో మరింత నిష్పక్షపాత దర్యాప్తు చేపట్టాలని సూచించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి, న్యాయస్థానాల్లో అభియోగాలను సమర్థంగా సమర్పించాలన్నారు. పోలీసింగ్‌ను మరింత విజిబుల్‌గా చేసి, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు భద్రతా భరోసా కల్పించాలి అని అధికారులను ఆదేశించారు. అక్రమ రవాణాలు, డ్రగ్స్ సరఫరా, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై పటిష్ఠ నిఘా పెట్టాలని, అనుమానిత కదలికలపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బెట్టింగ్, ఆన్‌లైన్ గేమింగ్, అక్రమ లోన్ యాప్ ముఠాలపై కఠినంగా వ్యవహరించాలి అని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. నగరంలో బెట్టింగ్ కార్యకలాపాలకు తావులేకుండా నిఘాను మరింత కఠినతరం చేయాలని, స్లైటెస్ట్ సమాచారం వచ్చినా వెంటనే దాడులు నిర్వహించి నిర్వాహకులను అరెస్ట్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, నగరంలో రహదారి విస్తరణ, ప్రభుత్వ అభివృద్ధి పనుల సమయంలో ఎటువంటి శాంతిభద్రతా సమస్యలు తలెత్తకుండా అధికారులు సమన్వయం చేసుకోవాలి అని సూచించారు. ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనైనా అణచివేయాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు.

### తీవ్ర నేరాలపై ప్రత్యేక దృష్టి...

తీవ్ర నేరాలకు పాల్పడే వ్యక్తులను హిస్టరీ షీట్లలో నమోదు చేసి, వారి కదలికలపై నిరంతర నిఘా పెట్టాలి అని పోలీసు అధికారులను ఆదేశించారు. శాశ్వత నేరస్తుల సమాచారాన్ని సరిహద్దు జిల్లాల పోలీస్ స్టేషన్లతో పంచుకుంటూ, వారి ముఠాలను పూర్తిగా కట్టడి చేయాలని సూచించారు. నిర్మానుష్య ప్రాంతాలను నేరస్తులు అక్రమ కార్యకలాపాలకు వేదికగా మలచుకోకుండా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి. డ్రగ్స్ సరఫరా, గుట్కా, మద్యం అక్రమ రవాణా, వ్యభిచారం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.

### ప్రతిరోజూ తనిఖీలు...

నగరంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్ తనిఖీలు ప్రతి రోజు నిర్వహించాలి అని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. ప్రమాదాల కారణంగా అమాయకుల ప్రాణాలు కోల్పోవడం నివారించేందుకు పోలీసులు నిరంతరం నిఘా పెట్టాలని, శిక్షలు మరింత కఠినతరం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) నరేష్ కుమార్, ట్రైనీ ఐపీఎస్ అధికారి సాయి రిత్విక్, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహెమాన్, రఘు, వేంకటేశ్, సాంబరాజు, రవి, సర్వర్, శ్రీనివాసులు అధికారులు పాల్గొన్నారు

## జీవనోపాధి కోల్పోతున్నాం... న్యాయం చేయండి



**మహా భద్రాచలం:** రామాలయం మాడవీధుల అభివృద్ధి పేరుతో గృహాలను తొలిగించడం కారణంగా, అవే గృహాలలో అద్దెకు ఉండి తర తరాలుగా బొమ్మల కొట్లు పెట్టుకుని జీవనం సాగిస్తున్న మేము తీవ్రంగా నష్టపోతున్నామని, మమ్మల్ని ఆదుకోవాలని కోరుతూ.. బొమ్మల దుకాణాల యజమానులు మంగళవారం ఆర్ డి ఓ దామోదర్ కు వినతిపత్రం అందజేశారు. గృహాలు తొలిగించే ముందు తమకు రామాలయం దగ్గరలో షాప్స్ నిర్మించి ఇవ్వాలని, తమకు సొంత గృహాలు లేవని వారు ఆ వినతపత్రం లో పేర్కొన్నారు.తాము రామాలయం అభివృద్ధికి వ్యతిరేకం కాదని, కానీ జీవనోపాది కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని కోరారు.

## వర్షపు నీటి గుంటలు పరిశీలన



**ముదిగొండ మార్చి 25 మహా :** వర్షపు నీటి గుంటల వార్షిక నిర్వహణ తనిఖీలో భాగంగా మండల కేంద్రమైన ముదిగొండ రెవిన్యూ ఉప గణాంకాల అధికారి ఆర్ గులాబ్ సింగ్,ముదిగొండ జనావాసాల మధ్య ఉన్న నీట గుంటలను మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని,వర్షపు నీటి గుంటలను ప్రతి కుటుంబం ఏర్పాటు చేసుకోవాలన్నారు.నీటి గుంటలు లేనివారు నిర్మాణం చేసుకోవాలని ఆర్ గులాబ్ సింగ్ సూచించారు.ఆయన వెంట నాయబ్ తాహశీల్దార్ కె లక్ష్మి,ఏఎస్ఓ విప్పర్ల సుమన్ ఉన్నారు.

## పెసర పంటను సందర్శించిన రెవిన్యూ డివిజనల్ గణాంకాధికారి

**ముదిగొండ మార్చి 25 మహా :** 2024-25 సంవత్సరానికి ఆహార,ఆహారేతర పంటల దిగుబడి అంచన మేరకు పెసర పంటకోత,యాసంగి సీజన్లో ప్రయోగంలో భాగంగా ముదిగొండ గ్రామానికి చెందిన సిహెచ్ ఉపేందర్,సిహెచ్ వీరయ్య అనే రైతుల పెసర సాగు పంటను క్షేత్రస్థాయిలో ఖమ్మం రెవిన్యూ డివిజనల్ గణాంకాధికారి ఆర్ గులాబీ సింగ్ మంగళవారం సందర్శించారు.ఈసందర్భంగా పెసర పంటను పరిశీలించి,నాలుగువైపులా 5ఐ5 మీటర్ల కొలతలు నిర్వహించారు.పంటకోత ప్రయోగం-1 య%శీ%దు కెజీ 1.836 గ్రాములు ప్రయోగం -2 య%శీ%దు కేజీ. 2.080 గ్రాములు దిగుబడి వచ్చిందని,ఈదిగుబడి వివరాలను పంటకోత ప్రయోగం యాప్ య%శీ%దు,నమోదుచేసి కేంద్ర గణాంకలశాఖకు పంపించమని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రణాళిక గణాంక మండల అధికారి విప్పర్ల సుమన్ పలువురు రైతులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
26-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు





# 188 కోట్ల 31 లక్షల రూపాయలతో

# ఖమ్మం నగర బడ్జెట్ ఆమోదం

**ఖమ్మం, మార్చి -25, మహా:** 2025-26 ఆర్థిక సంవత్సరానికి 188 కోట్ల 31 లక్షల రూపాయలతో ఖమ్మం నగర బడ్జెట్ ఆమోదం పొందినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ కు సంబంధించి 2025-2026 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాలు, ఆదాయ, ఖర్చు వివరాలు, 2024-2025 సవరించిన బడ్జెట్ తదితర అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ఖమ్మం నగరపాలక సంస్థ కు 188 కోట్ల 31 లక్షల రూపాయలతో బడ్జెట్ ను ఆమోదించడం జరిగింది. ఇంటి పన్ను ద్వారా 33 కోట్ల 92 లక్షలు, సర్ చార్జ్ స్టాంప్ డ్యూటీ ద్వారా 13 కోట్లు, పన్నేతర ఆదాయం ద్వారా 55 కోట్ల 90 లక్షల ఆదాయం సమకూరుతుందని బడ్జెట్ లో అంచనా వేయడం జరిగిందని అన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ చార్జీలు, రుణాల చెల్లింపు, 10% గ్రీన్ బడ్జెట్ కలుపుకొని చార్జీ వ్యయం క్రింద 65 కోట్ల 5 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు. ఇంజనీరింగ్ విభాగం నిర్వహణ ఖర్చు, సాధారణ పరిపాలన టౌన్ ప్లానింగ్ కు 14 కోట్ల 12 లక్షల రూపాయలు, క్యాపిటల్ ఖర్చు కు 23 కోట్ల 65 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రణాళికేతర నిధులు, ప్రణాళిక నిధులు, ఇతర గ్రాంట్స్ ద్వారా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో వచ్చే ఆర్థిక సంవత్సరం 78 కోట్ల 72 లక్షల క్యాపిటల్ ప్రాజెక్ట్స్ ఫండ్ బడ్జెట్ అంచనాలను రూపొందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ బడ్జెట్ ప్రాథమిక లెక్కలపై లోతుగా చర్చ పెట్టడం జరిగిందని అన్నారు. ఆస్తి పన్ను వసూలు లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్పోరేషన్ పరిధిలో ఆస్తి పన్ను, ఇతర పన్నులు రీ- అసెస్మెంట్ చేసి ఆదాయ మార్గాలు పెంచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. కార్పోరేషన్ లో గతంలో ఎక్కడా లేని విధంగా వరదలు వచ్చిన సమయంలో అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పని చేశారని కలెక్టర్ ప్రశంసించారు. వరదలు వచ్చిన ప్రాంతాల్లో ఆస్తి పన్ను సడలింపులో సైతం పాలనావర్గం మంచి నిర్ణయం తీసుకుందని కలెక్టర్ అభినందించారు. ఎల్.ఆర్.ఎస్. ద్వారా కూడా కార్పోరేషన్ కు ఆదాయం వస్తుందని, వాటిని సైతం సరిగ్గా వినియోగించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. టౌన్ ప్లానింగ్, అద్దెల ద్వారా వచ్చే ఆదాయం, పన్నుల వసూలు మొదలగు ఆదాయ మార్గాలు పెంచుకోవడం, గతం కంటే 25 శాతం ఆదాయం పెరిగిందని కలెక్టర్ తెలిపారు.

## కార్పొరేషన్‌లో అధిక ప్రాధాన్యత

కార్పొరేషన్‌లో అధిక ప్రాధాన్యత ఎక్కడ ఉందో పాలక వర్గంలో చర్చ జరిపి ఆ పనులను మొదట చేపట్టాలని అన్నారు. డ్రైయినేజ్ ప్లాన్ పై దృష్టి పెట్టుకోవాలని అన్నారు. ప్రాథమిక అవసరాలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ అన్నారు.పూణే నగరం వెళ్ళి అక్కడ జరుగుతున్న మంచి ప్రాక్టీసెస్ ఇక్కడ అమలుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్బన్‌కు ప్రత్యేకంగా ఇద్దరు తహసిల్దార్, ముగ్గురు సర్వేయర్లు ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని, నెల రోజులలో ప్రభుత్వం నుంచి ఆమోదం లభిస్తుందని అన్నారు. దూరదృష్టితో మాస్టర్ ప్లాన్‌ను తయారు చేస్తున్నామని అన్నారు.

## ఇంకుడు గుంత ఏర్పాటు

భూ గర్భ జలాలు పెంచుకునేందుకు నిర్మించే ప్రతి భవనంలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ రహిత ఖమ్మం జిల్లాగా రూపుదిద్దేందుకు ప్రణాళిక బద్దంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులకు తప్పనిసరిగా గౌరవం అందించాలని, అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు లభిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో తీగల వంతెన నిర్మాణానికి సంబంధించి పనులు వేగవంతం చేయడంలో భాగంగా స్మశాన వాటిక అభివృద్ధికి ఎంపీ, ఎమ్మెల్సీల నిధులలో భాగంగా 4 కోట్లు కేటాయించాలని మంత్రి ప్రతిపాదనను అందరం ఆమోదించామని అన్నారు